



నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**గుంటూరు పల్నాడు**

ఆదివారం 17 ఆగస్టు 2025 - పేజీలు 8



# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

- వాతావరణ శాఖ హెచ్చరిక
- మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని సూచన
- పలు జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

దక్షిణ ఛత్తీస్‌గఢ్, దాని పరిసర ప్రాంతాలలో అల్పపీడనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ శనివారంతెలిపారు. అలాగే సోమవారం నాటికి వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో మరోక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. వీటి ప్రభావం వల్ల రానున్న మూడు రోజులపాటు కోస్తాలో చెదురుమదురుగా భారీ నుంచి అతిభారీ వర్షాలు, రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. వచ్చే మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని ఆయన సూచించారు. భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు,హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోను పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. ఇప్పటికే వర్ష ప్రభావిత జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు.రానున్న మూడు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. నేడు అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. దీంతోపాటు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, కోనసీమ,

**మిగతా 3వ పేజీలో**

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గౌతు లచ్చన్న



**గుంటూరు, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా శనివారం ఉదయం పలువురు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఓల్డ్ క్లబ్ రోడ్డు వద్ద ఉన్న డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి నగర పాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర, శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్, నక్కా ఆనందబాబు, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, రాష్ట్ర మాదిగ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వుల ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుంటూరు నగరం బస్టాండ్ దగ్గరలోని ఆయన విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఘనంగా నివాళి అర్పించడం జరిగిందన్నారు. గౌతు లచ్చన్న బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంకిత భావంతో కృషి చేసిన ప్రజా నేత అని కొనియాడారు. భావి తరాలు ఆయన పోరాట పటిమ, పేదల పట్ల ఆయన చూపిన సేవానిరతిని స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు, బీసీ సంక్షేమ సంఘాల నాయకులు గౌడ సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## విజన్ ఉంటే విజయాలు సాధ్యం

- కమ్యూనికేషన్ స్కిల్స్‌లో అప్ డేట్ అవ్వాలి
- ఎస్సీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ను ఏడాదిలో పూర్తి చేశాం
- తరగతులను ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విజన్ ఉంటే విద్యార్థులు విజయాలు సాధించవచ్చని, ఎప్పటికప్పుడు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్, సాంఘిక సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి నాయక్ అన్నారు. స్థానిక కోడిగుడ్డు సత్రంలోని ఎస్సీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో శనివారం జర్మన్ లాంగ్వేజెస్ తరగతులు ప్రారంభించారు. కార్యక్రమానికి మేయర్ కోవెలమూడి నాని, మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, డిప్యూటీ మేయర్ సజీల, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ లావణ్య వేణి, డిప్యూటీ డైరెక్టర్ చెన్నయ్య, స్కిల్ కమ్యూనికేషన్ ఈడీ మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రధానమని సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని సూచించారు కోడిగుడ్డు సత్రంలో ఎస్సీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో 400 మంది పిల్లలకు వసతి సౌకర్యం ఉందన్నారు. జర్మన్ లాంగ్వేజ్ శిక్షణకు 42 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. వీరిలో ఒకరిని ఫారిన్ పంపించేందుకు పీ-4 కార్యక్రమం ద్వారా తాను దత్తత తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే నసీర్ వెల్లడించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం లో స్కిల్ కమ్యూనికేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎస్సీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి 2017లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో నిధులు మంజూరు చేయడంతో హాస్టల్ నిర్మాణం ప్రారంభమైందని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. తాను ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఎస్సీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి సంబంధించిన ఫైల్ ను సీఎం చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకొని వెళ్లానని తెలిపారు. రూ.1.80 కోట్ల నిధులు

**మిగతా 3వ పేజీలో**

# డి జె పి ఎస్ కిడ్స్ స్కూల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**
గుంటూరు విద్యానగర్ నాలుగో లైన్ లోని 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను దివ్య జ్యోతి కిడ్స్ మరియు దివ్య జ్యోతి చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం డి జె పి ఎస్ కిడ్స్ డైరెక్టర్ కొరిట పాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి దేశభక్తి ఉండాలని తెలియజేశారు. దివ్య జ్యోతి చైల్డ్ డెవలప్మెంట్ డైరెక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ స్వతంత్రం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు దేశం పట్ల గౌరవం కలిగి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి. అనంతరం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవాని, ప్రవళిక, కరుణ, కవిత, సద్గుణ కుమార్, సహ సాహదాపు బేగం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అరండల్ పేట ఎస్ఐ కృష్ణ బాజీకి సేవా పతకం




**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్:**
గుంటూరు అరండల్ పేట ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కృష్ణ బాజీకి ఉత్తమ సేవా ప్రశంసా పత్రం లభించింది. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ పతకం తీసుకోవడం ద్వారా మరింత గా ఉద్యోగ బాధ్యత పెరిగినట్లు అయిందని ఈ సందర్భంగా ఎస్ ఐ కృష్ణ బాజీ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకోవటం పట్ల పలువురు ఎస్సై కృష్ణ బాజీని అభినందించారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**వట్టిచెరుకూరు, మేజర్ న్యూస్ :** శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం కృష్ణాష్టమి సందర్భంగా వట్టిచెరుకూరు శ్రీ రుక్మిణి సత్యబామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో అర్చకులు శివన్నారాయణ చార్యులు, తిరుమల చార్యులు విశేష పూజలు చేశారు. అనంతరం స్వామి వారిని అలంకరించారు. తధనతారం గ్రామంలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.





# డా. సర్దార్ గౌతు లచ్చన్న 116 వ జయంతి ఘన నివాళులు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని గౌడ సంఘం ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న గారి 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన వ్యక్తులలో ప్రముఖులు గౌతు లచ్చన్న, సర్దార్ బిరుదాంకితుడు, ఆయన ఒక జాతికో ఒక మతానికో ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు ఈ దేశ స్వాతంత్రాన్ని అనుభవిస్తు, స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన పోరాటం ఒక స్ఫూర్తి, ఆయన ఒక ఆదర్శం అన్నారు. అదేవిధంగా గౌడ సంఘం రాష్ట్ర నాయకులు వాకా రాంగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వర్ధంతిలను అధికారికంగా నిర్వహించడం కోసం తీసుకున్న నిర్ణయాన్నిస్వాగతిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం , స్వాతంత్ర సమరయోధులు, గౌతు లచ్చన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం పట్ల ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ, గతంలో నారా చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్, పవన్ కళ్యాణ్, ఇచ్చిన హామీ మేరకు రాజధాని అమరావతి ప్రాంతంలో సర్దార్ గౌతు లచ్చన్న స్మృతి వనాన్ని 10 ఎకరాల స్థలంలో నిర్మిస్తాం ఒక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం అని పలు సందర్భాలలో హామీ ఇచ్చారు ఆ హామీని నెరవేర్చాలని, రాష్ట్ర బీసీ సంఘం జనరల్ సెక్రెటరీ కుక్కల రాంప్రసాద్ అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం నాయకులు అనుమోలు ఏడుకొండల గౌడ్ బిజెపిగీత కార్మికసంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు, కుక్కల మల్లికార్జునరావు, పాగోలు శ్రీనివాసరావు, క్రోసరి పూర్ణచంద్ర రావు, కారంకి కోటేశ్వరరావు ,డాక్టర్ ఉప్పాల శివాజీ , యడవల్లి మధుబాబు పాగోలు రాము, తుళ్లూరు నరసింహారావు చింతా పోతురాజు, తాత సాంబశివరావు వీరంకి రంగారావు తదితరులు పాల్గొన్నారు పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సర్దార్ గౌతు లచ్చన్న గారి చిత్రపటానికి పూలు మాలలు వేసి అనంతరం సెంటర్ లో సర్దార్ గౌతు లచ్చన్న వున్న విగ్రహానికి పూలు మాలలు వేసి ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామం నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే గుంటూరు నగర కమిటీ ఎంపిక



**గుంటూరు, మేజర్ న్యూస్:** ఏపీయూ డబ్ల్యూజే గుంటూరు నగర మహాసభ శనివారం గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎస్ ఎన్ మీరా అధ్యక్షతన కొత్తపేటలోని మల్లయ్య లింగం భవన్ లో జరిగింది. కార్యక్రమానికి సంఘం రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ మీడియా అధ్యక్షులు యేచూరి శివ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పి. భక్తవత్సలరావు, జిల్లా కార్యదర్శి కె. రాంబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గుంటూరు నగర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగర అధ్యక్షులుగా కొంగర వెంకయ్య, ( విశాలాంధ్ర ).. గౌరవ అధ్యక్షులుగా కె. తిరుపతి రెడ్డి (ఆంధ్రప్రభ), కార్యదర్శిగా బి.వై రెడ్డి (కార్తీక్, సిటీ న్యూస్ తెలుగు ఛానల్ ), ఉపాధ్యక్షులు బి. వెంకటేశ్వర రావు (ఈనాడు ), ఆళ్ల వీరభద్రర రావు ఏ భద్రం ( నేటి దినపత్రిక సూర్య ), ::సహాయ కార్యదర్శులుగా జి. అ- ప్పారావు, (ఆంధ్రప్రభ), కొండెపాటి సుజిబాబు, (విశాలాంధ్ర ), రామ్ భాస్కర్( వార్త ), కోశాధికారిగా షేక్ సుభాని(ఎస్ ఆర్ కె న్యూస్ ఛానల్ ) :::::: కార్యవర్గ సభ్యులుగా దూపాటి ప్రకాష్, ( సాక్షి దినపత్రిక ) చెరుకూరి సుబ్బారావు, ( ఐ న్యూస్ ) పి. లూర్థురాజు, (బి ఆర్ కే ఛానల్ ) వహీద్ (కాకతీయ దినపత్రిక ), రఘునాథ రెడ్డి ( భారత్ ప్రతినిధి ), పి. కోటేశ్వరరావు ( సిటీ న్యూస్ తెలుగు ఛానల్ ) లను ఎన్నుకున్నారు...... నూతనంగా ఎంపికైన ఈ కమిటీని ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర నాయకులు భక్తవత్సలరావు, పులివర్తి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ ఎన్ మీరా, కె రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, జిల్లా కమిటీ సభ్యులు పరస్యం నాయక్, రత్నాకర్, రాంప్రసాద్, షరీఫ్,భాష, నగర మాజీ అధ్యక్ష ,కార్యదర్శులు కిరణ్ కుమార్, ఫణి కుమార్, ఆసిఫ్ జిల్లా, నగర నాయకులు ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన వారు యూనియన్ బలోపేతానికి విశేష కృషి చేయాలని కోరారు. జర్నలిస్టులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణమే స్పందించి వారి సమస్యలు పరిష్కరించే దిశగా పయనం అవ్వాలని సూచించారు. జిల్లా, రాష్ట్ర నాయకత్వం తలపెట్టిన ఏ కార్యక్రమాన్ని అయినా విజయవంతం చేయాలని తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ ఇన్సూరెన్స్, గుంటూరులో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆదివారం జరిగే ఏపీయూడబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవాన్ని నగరంలో విజయవంతం చేయాలని, ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు.

# ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి ఉత్సవాలు

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు**

**నరసరావుపేట మేజర్ న్యూస్:** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త, రైతు ఉద్యమ నాయకుడు అయిన సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా బీసీ సంఘాల ఆధ్వర్యంలో నరసరావుపేట జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఘనమైన జయంతి ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథిగా పాల్గొని, సర్దార్ గౌతు లచ్చన్న జీవిత విశేషాలను, సేవలను వివరిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సభలో మాట్లాడుతూ ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఈ సమాజంలో కులం కాదు గుణం కావాలని, మతం కాదు మానవత్వం ఉండాలని అన్నారు. దానికోసం మనం మహానుభావులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న 1909 ఆగస్టు 16న శ్రీకాకుళం జిల్లా, సోంపేట మండలం, బారువా గ్రామంలో జన్మించిన లచ్చన్న, 21 ఏళ్ల వయసులో గాంధీజీ పిలుపు మేరకు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, స్వాతంత్ర్య ఉద్యమంలోకి అడుగుపెట్టారు. ఆయన 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి, మొత్తం 7 సార్లు జైలు శిక్ష అనుభవించారు. జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా 1930లో శ్రీకాకుళం నుండి మద్రాసు వరకు నిర్వహించిన రైతు చైతన్య యాత్రలో ఆయన పాల్గొన్నారు. అంటరానితనం నిర్మూలన కోసం హరిజన సేవా సంఘాలను ఏర్పాటు చేసి, బడుగు బలహీన వర్గాలకు విద్య, ఆలయ ప్రవేశం, ఆర్థిక సహాయం అందించారు.రాజకీయ రంగంలో, లచ్చన్న 1952 నుండి 1983 వరకు సోంపేట నియోజకవర్గం నుండి 7 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన ప్రకాశం పంతులు మరియు బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గాలలో విద్యుత్, కార్మిక శాఖల మంత్రిగా సేవలందించారు. 1978లో ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. తెలంగాణా రాష్ట్ర ఔచిత్యంపై పుస్తకం రాసి, చిన్న రాష్ట్రాల అవసరాన్ని సమర్థించారు. ఆయన సేవలకు గుర్తింపుగా, సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత 'సర్దార్' బిరుదు పొందిన ఏకైక వ్యక్తిగా నిలిచారు.ఎమ్మెల్యే చదలవాడ లచ్చన్న జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన సామాజిక న్యాయం కోసం చేసిన కృషిని స్ఫూర్తిగా స్వీకరించాలని కోరారు. "సర్దార్ గౌతు లచ్చన్న జీవితం సామాన్యుడు అసాధారణ ఫలితాలను సాధించగలడని నిరూపించింది. ఆయన



స్వాతంత్ర్య సమరంలో, సామాజిక సంస్కరణలలో చూపిన నిబద్ధత యువతకు మార్గదర్శకం," అని ఆయన అన్నారు.

**కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలు :**
సభలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాల గురించి వివరించారు. ఈ పథకాలు రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక అభివృద్ధికి, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల ఉద్ధరణకు దోహదపడుతున్నాయని తెలిపారు. ఈ పథకాలలో ఉచిత బస్సు ప్రయాణం, రైతు సహాయం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారత, విద్యా సంస్కరణలు, మరియు పేదలకు ఆర్థిక సహాయం వంటివి ఉన్నాయని పేర్కొన్నారు. "సర్దార్ గౌతు లచ్చన్న ఆశయాలకు అనుగుణంగా, కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం కోసం కృషి చేస్తోంది," అని ఆయన అన్నారు. జయంతి ఉత్సవ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్ రావు, ఎస్సీ వెల్ఫేర్ అధికారి సంతోష్ కుమార్, బీసీ సంఘాల పల్నాడు జిల్లా అధ్యక్షుడు మురళి, ఇతర నాయకులు, కార్యకర్తలు, పాఠశాల కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మానికి అండగా నిలిచిన శ్రీకృష్ణుడు

- తెదేపా కేంద్ర కార్యాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి. వేడుకలు
- పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని గోపాలకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీకృష్ణుడు ధర్మానికి అండగా నిలిచి సమాజానికి న్యాయం చేశాడు. శ్రీకృష్ణుడి గీతా సూత్రాలు యుగయుగాల పాటు మనకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి. తెలుగుదేశం పార్టీ కూడా అదే మార్గాన్ని అనుసరిస్తోందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో సుపారిపాలన అందిస్తున్నామని, 40 రోజుల్లో సుపారిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా కోట్లాది ప్రజల ఇళ్లను సందర్శించి వారి అభిప్రాయాలను సేకరించామని పేర్కొన్నారు. ప్రజల్లో చంద్రబాబు పాలనపై అపార విశ్వాసం నెలకొందని ఆయన వివరించారు. సూపర్ సిక్స్ హామీలలో 90% అమలు చేయడం ద్వారా ప్రభుత్వ నిబద్ధతను చూపించామన్నారు. ముఖ్యంగా మహిళల కోసం ప్రారంభించిన స్త్రీశక్తి ఉచిత బస్సు సేవ లక్షలాది కుటుంబాలకు ఊరటనిస్తోందని, ఇది మహిళల గౌరవానికి, భద్రతకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని పల్లా స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో అణచివేత, అరాచకాలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు రాష్ట్రంలో స్వేచ్ఛా వాతావరణం నెలకొని, సంక్షేమం- అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అశోక్ బాబు, నేతలు పరుచూరి కృష్ణ, పార్టీ ప్రధాన కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. చిన్నారులకు మిఠాయిలు, పుస్తకాలు పంపిణీ చేశారు..

# రైతు పోరాటయోధుడు గౌతు లచ్చన్న



## నివాళులర్పించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

స్వాతంత్ర్య సంగ్రామంలో తెల్లదొరలను ఎదురించి నిలిచిన సర్దార్ గౌతు లచ్చన్న రైతాంగ పోరాట యోధుడని అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్, సుద్దపల్లి డొంక వద్ద ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గౌతు లచ్చన్న అంటే కేవలం స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాదని పేద, బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పోరాడిన నాయకుడని తెలిపారు. తన జీవితాన్ని దేశం కోసం, ప్రజల శ్రేయస్సు కోసమే అంకితం చేశారని వివరించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో గౌతు లచ్చన్న పోరాటం అనిర్వచనీయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా రైతుల హక్కుల కోసం, కార్మికుల సంక్షేమం కోసం పాటుపడ్డారని తెలిపారు. రైతు ఉద్యమాలకు ఆధ్వర్యం వహించి "రైతు బిడ్డ"గా గుర్తింపు పొందారన్నారు. భూమి పంపిణీ, కూలీల సంక్షేమం, విద్యా విస్తరణలో ఆయన తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర రాజకీయాలపై గొప్ప ప్రభావం చూపించాయని చెప్పారు. ప్రజలకు ఆయన చేసిన పోరాట ఫలితమే "సర్దార్" అనే బిరుదు అని వివరించారు. నిస్వార్థ సేవ, ప్రజల కోసం నిత్యం కృషి చేసే జిజ్ఞాస నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములకొండ శ్రీను, రావుల మని, వంగర ఏడుకొండలు, గాలి సతీష్ బాబు, కార్పొరేటర్ మీరావాలి, డివిజన్ అధ్యక్షులు రియాజ్, బత్తిని శంకర్, ఏమినేడి శ్రీనివాసరావు, పోస్టల్ శ్రీను, అనుమోలు ఏడుకొండలు, గోళ్ళ వెంకటేశ్వరరావు, మణికంఠ, గాలి నాగేశ్వరరావు, ఏతాకుల నాగేశ్వరరావు, నరేంద్ర, బిచ్చుల నారాయణ, గోళ్ళ కాశి, కోసూరి రాము, బిచ్చల కృష్ణ, బత్తిని నారాయణ, %జుఋా% ప్రసాద్, వెంకటేశ్వరావు, లక్ష్మయ్య, గాలి శివశంకర్, గోపి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ తల్లి సేవలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని 18వ డివిజన్ ఆర్ అగ్రహారం పోలేరమ్మ గుడిలో ప్రత్యేక పూజలు, కొలుపుల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులతో గుంటూరు ప్రజలు సుఖశాంతులతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు, నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం దేవుని ఆశీస్సులు తోడై గుంటూరును మరింత ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు, మహిళలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# టీడీపీ కార్యాలయంలో ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజక వర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు డా. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ "స్వాతంత్ర్య ఉద్యమంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి అనేక పోరాటాల్లో గౌతు లచ్చన్న కీలక పాత్ర పోషించారని, వెనుకబడిన వర్గాల సంక్షేమం, రైతులు-కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం నేటి తరాలకు స్ఫూర్తి అని ఎమ్మెల్యే కొనియాడారు. గాంధేయవాదిగా సామాజిక న్యాయం సాధనలో చూపిన మార్గం చిరస్మరణీయమని, సర్దార్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని, ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి బీసీల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంతా ప్రశాంత్ గౌడ్, పరుచూరి సంజీవ్ రావు, చాంద్, శివ, అన్నవరపు మల్లి, రాచకొండ నాగేశ్వరరావు, మొవ్వ వేణు బాబు, గుఱ్ఱం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

(మొదటి పేజీ తరువాయి)

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. సోమవారం తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం,అనకాపల్లి, కాకినాడ,కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. శనివారం సాయంత్రం 6 గంటల నాటికి శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో 30.2మిమీ, మన్యం జిల్లా జియమ్మవలసలో 27. 2మిమీ, కర్నూలు జిల్లా పందికోనలో 27మిమీ చొప్పున వర్షపాతం నమోదయిందని ఆయన వెల్లడించారు..

# విజన్ ఉంటే విజయాలు సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేయడంతో హాస్టల్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేశామని వెల్లడించారు. తాము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ హాస్టల్ లో విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు 1995లో 20-20 విజన్ గురించి చెబితే చాలా మంది నమ్మలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం హైదరాబాదులో హైటెక్ సిటీతో పాటు ఇతర దేశాలలో ఉద్యోగాల్లో స్థిరపడిన వారందరూ సీఎం చంద్రబాబు నాయుడు విజినరీ ద్వారానే ఎదిగారని తెలిపారు. ఇలానే ప్రతి విద్యార్థి ఆలోచించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ సూచించారు.

# వ్యాన ఎగ్జిబిషన్ షో అదుర్స్



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** ఈ జెమ్ స్టోన్ ఫెస్టివల్ జ్యువెలరీ షో లో "వ్యాన" కలెక్షన్లతో పాటు అద్భుతమైన రత్నాలు., అన్ కట్ డైమండ్స్ తో కూడిన సాంప్రదాయ ఆభరణాల సేకరణను ప్రదర్శించారు. ఈ "వ్యాన" ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి అహ్మద్ హాజరై జ్యువెలరీ షోను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "వ్యాన" అనేది కేవలం ఆభరణాల సేకరణ మాత్రమే కాదని, మహిళా స్ఫూర్తి యొక్క అనేక ఛాయలకు ప్రశంస అని అన్నారు. సెప్టెంబర్ ఏడవ తేదీ వరకు జరగనున్న ఈ ఆభరణాల ప్రదర్శనలో అన్ని రకాల రత్నాలు, అన్ కట్ వజ్రా భరణాల తరుగు చార్జీలపై ఇరవై ఐదు శాతం వరకు తగ్గింపును అందించనున్నట్లు వారు వెల్లడించారు. అదే విధంగా ఆభరణాల వ్యాపారానికి అతీతంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సమాజాభివృద్ధిపై ప్రభావం చూపించడంలో లోతుగా దృష్టి సారించి విద్య,ఆరోగ్య సంరక్షణ,గృహ నిర్మాణం,మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ, ఆకలి నిర్మూలన వంటి సి.ఎస్.ఆర్ కార్యక్రమాలకు తాము ఆర్జించిన లాభాలలో ఐదు శాతాన్ని కేటాయిస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మిసెస్ గార్జియస్ ఇండియా ప్లస్ 2025 టైటిల్ విన్నర్ కొలిశెట్టి నీలిమ,ప్రియ ఇందన, హర్షిత,సాహితీ రెడ్డి, శివాని,రమ్య, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలరీ అసిస్టెంట్ స్టోర్ హెడ్ జితిన్.,మార్కెటింగ్ మేనేజర్ గోపీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పోలీస్ మెడల్‌కు ఎంపికైన గోళ్ళమూడి మధుసూదనరావు కు అభినందన



**గుంటూరు, రూరల్ మేజర్,న్యూస్ :**
స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి విశిష్ట సేవా పతకానికి ఎంపికైన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సెక్యూరిటీ కమిషనర్ గోళ్లమూడి మధుసూదనరావును కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ పెన్షనర్స్ అసోసియేషన్ సత్కరించింది. శనివారం పట్టాభిపురంలోని రైల్వే డివిజన్ కార్యాలయంలో మధుసూదనరావు ను పెన్షనర్స్ సంఘనేతలు టి.వివేకానంద, గుమ్మడి సీతారామయ్యచౌదరి, పి.వి.సత్యనారాయణ, పి.కోటేశ్వరరావు, ఎన్.ఎస్.నగేష్ బాబు కలిసి పుష్ప గుచ్ఛం అందించి, అభినందించారు. ఈ సందర్భంగా టి.వివేకానంద, గుమ్మడి సీతారామయ్యచౌదరి మాట్లాడుతూ.. స్మగ్లింగ్ ను నిరోధించటానికి అర్.పి.ఎఫ్, కస్టమ్స్ శాఖల మధ్య వున్న అనుబంధాన్ని, సహకారాన్ని, మైత్రిని వివరించారు. నిబద్ధత, నిస్వార్థ సేవలతో పనిచేస్తున్న మధుసూదనరావుకు రాష్ట్రపతి అవార్డు దక్కటం ప్రతిభకు లభించిన గుర్తింపు అన్నారు. మధుసూదనరావు మాట్లాడుతూ.. ఉద్యోగి పురోభివృద్ధికి పురస్కారాలు ప్రోత్సాహాలుగా పనిచేస్తాయన్నారు. వృత్తిలో అంకితభావం, పట్టుదల ఉంటే అత్యున్నత శిఖరాలు అధిరోహించవచ్చునన్నారు. అనంతరం అర్.పి.ఎఫ్ శాఖలోని పలువురు అధికారులు, సిబ్బంది మధుసూదనరావును అభినందించారు.

# అతుకుల రోడ్డు ఏ గుంటల రోడ్డు

- ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని పాలకులు
- ప్యాచ్ వర్క్ చేసిన ఉపయోగం లేదు
- వర్షాలు పడితే ప్రమాదాలకు గురవుతున్న వాహన చోదకులు




**పెదనందిపాడు: మేజర్ న్యూస్ :** మా ప్రభుత్వం వస్తే అందరికి మేలు చేస్తాం మరి ముఖ్యంగా రోడ్లు బాగు చేస్తాం ప్రయాణానికి ఇబ్బంది లేకుండా చేస్తాం అని ఎన్నికల సమయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు, తీరా గెలిచిన తర్వాత హామీని తుంగలోకి తొక్కారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం లో ఉన్న రోడ్లన్ని బాగు చేయాలని గ్రామాల్లోకి వెళితే స్థానిక శాసన సభ్యులదే బాధ్యత అని ప్రకటించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. సంక్రాతి కి మేము వస్తున్నాము అంటే గ్రామాల్లో రోడ్లు బాగుండాలని మంత్రులకు, శాసన సభ్యులకు తీపి వార్నింగ్ ఇచ్చారు. కానీ అధినేత మాటలు పట్టించుకోకుండా, స్థానిక శాసన సభ్యులు, కాంట్రాక్టర్లు నామ మాత్రంగా పని చేయడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. పాత మద్రాస్ రోడ్డు, ప్రస్తుత గుంటూరు పర్చూరు ప్రధాన రహదారిలో ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గతంలో ఆరు నెలల క్రితం రోడ్డు పై పడిన గుంటలను పూడ్చే కార్యక్రమం చేపట్టారు. కానీ పూడ్చిన ఆరు నెలలు డాటగానే పడిన గుంటలు మల్ల పడుతున్నాయని గ్రామస్తులు, వాహన చోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడితే ఆ గుంటలు కనపడవని, వర్షపు నీరు ఉండటం వలన చాలా మంది ప్రమాదలకు గురవుతున్నారని వారు వాపోయారు. ఇకనైనా స్థానిక శాసన సభ్యులు స్పందించి రోడ్లు బాగు చేయించాలని ప్రజానీకం విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యార్థులకు మంచినీటి సౌకర్యం





**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** విద్యార్థినీ విద్యార్థులకు శుద్ధ జల నీటి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా వాటర్ ప్లాంట్‌ను అందించామని దాత కే.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆనందపేటలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు అచీవర్స్ సౌజన్యంతో మంచికలపూడి గ్రామానికి చెందిన కొండపనేని నాగేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారులు కొండపనేని సాంబశివరావు,సుబ్బారావు, మౌళయ్య ఇచ్చిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ని వారి కుమారులు కొండపనేని శ్రీనివాసరావు,విజయ్ కృష్ణ, మురళీ కృష్ణలు ప్రారంభించారు. కొండపనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ మనిషికి గాలి తర్వాత నీరు అత్యంత ముఖ్యమైనది అన్నారు. కలుషిత నీటి వలననే అనేక వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. అందుకే భావి భారత పౌరులుగా ఎదిగే విద్యార్థులకు శుభ్రమైన నీటిని అందించాలని అనే సత్సంకల్పంతో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ని ఏర్పాటు చేశామని చెప్పారు. రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు అచీవర్స్ ప్రెసిడెంట్ రొటేరియన్ కొండపనేని విజయ్ కృష్ణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ వారు ముందుటారని వెనుకబడిన ఒక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఉద్దేశంతో ఈ ప్లాంట్ ఏర్పాటు చేశామని దీనికి మా రొటేరియన్ శీలంనేని సాంబశివరావు మాకు ఈ అవకాశాన్ని కల్పించారని అన్నారు. అనంతరం గ్రామ పెద్దలు స్థానిక నాయకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు దాతలను ఘనంగా సత్కరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు అచీవర్స్ విద్యార్థులకు కాపీ బుక్స్, పెన్సిల్స్ తదితరాలతో ఉన్న కిట్స్‌ని పంచిపెట్టారు. కార్యక్రమానికి హాజరైన అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు.

# ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 116 వ జయంతి వేడుకలు





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రైతు బాంధవుడు కార్మికుల శ్రేయోభిలాషి, ఉత్తరకోస్తాల ఉదయించిన సూర్యుడు ,సిక్కోలు సింహం ,స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న 116 వ జయంతి వేడుకలను విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పరి.శ వెంకటేశ్వర ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం పరిశ మాట్లాడుతూ గౌత లచ్చన్న శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకా బారువ గ్రామంలో చిట్టయ్య రాజమ్మ దంపతులకు జన్మించారని స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ పిలుపునందుకుని ఉప్పు సత్యాగ్రహం, దండి సత్యాగ్రహం ,క్విట్ ఇండియా ఉద్యమం సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొని పలుమార్లు జైలుకు వెళ్లడం జరిగిందన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం సర్దార్ గౌతు లచ్చన్నను పట్టుకుంటే బహుమతి ప్రకటించిందని అన్నారు. 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్రం వచ్చిన తదుపరి ప్రకాశం పంతులు తోపాటు సర్దార్ గౌతు లచ్చన్న జైలు నుండి విడుదల అయ్యారన్నారు . రైతంగా సమస్యల కోసం ఇచ్చాపురం నుంచి. మద్రాస్ వరకు పాదయాత్ర చేశారని అన్నారు. మద్రాస్ రాజధాని మార్పు విషయంలో మంత్రి పదవికి రాజీనామా చేశారని సర్దార్ అనే బిరుదు సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత గౌతమ్ లచ్చన్న కేదక్కిందని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కేసన రామస్వామి, చెన్ను నాగమల్లేశ్వరరావు, శారద ఐటిఐ కరస్పాండెంట్ బడుగు వెంకట నారాయణ ,నీలా రమేష్, ఈ. మాణిక్యాలరావు, ఉప్పాల శ్రీనివాసరావు, పరిశ.గోవర్ధన్ ,కొనకాల శ్రీనివాసరావు ,సమ్మెట పోతురాజు, సొంటి జయకృష్ణ ,గుంటూరు మనోహర్ ,బొర్రా శ్రీనివాసరావు, బొర్రా మురళి ,పరుచూరి నాగరాజు ,వాకా నాగరాజు ,జంపని అంజయ్య, శ్రీనివాసరావు, అనగాని రమేష్, కే. గోపి ,జె. దుర్గయ్య ,జె . శివాజీ, కే . కోటేశ్వరరావు, అభిమానులు పాల్గొన్నారు.

# గీతాంజలి లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని గీతాంజలి రెసిడెన్షియల్ క్యాంపస్ నందు క్రిష్ణస్తానమి వేడుకలు ఘనంగా నిర్వహించారు . వేడుకలో భాగంగా స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి పాల్గొని ప్రసంగించారు . ఆమె మాట్లాడుతూఅందంగా ,చిరునవ్వుతో, అందరికి ఆనందాన్ని పంచే శ్రీకృష్ణుడు వెనక ఎన్ని కష్టాలు ఉన్నాయోనని, శ్రీకృష్ణుని జీవితం... దారుణమైన ముళ్ళబాట అని, సుఖంగా, హాయిగా ఉన్నట్టు కనిపించినా కృష్ణుడు తానెన్ని కష్టాలు పడినా కూడా, ఏనాడూ ముఖాన చిరునవ్వు చెదరకుండా నిలిచాడు అన్నారు. ఆ చిరునవ్వు కారణంగానే ఆయన కష్టాలు, మనకు కష్టాలుగా కనిపించవు. పుట్టింది మొదలు దేహత్యాగం చేసేవరకూ కూడా ఎన్నో కష్టాలు, సమస్యలతో మనశ్శాంతి సైతం కరువై, స్థిరజీవనం లేకుండా కాలం గడిపాడు కృష్ణుడు అని, కృష్ణుడు పుట్టకముందే అతని సోదరులు దారుణంగా చంపబడ్డారన్నారు. తల్లిదండ్రులు, తాత చెఱసాలలో మ్రగ్గిపోయారు. కృష్ణుడు పుట్టడమే ఖైదీగా పుట్టాడు. పుట్టిన మరునిమిషమే కన్న తల్లిదండ్రులకు దూరమయ్యాడు. అనేక కష్టాలతో వ్రేపల్లెకు వలసపోయాడు. కొన్ని వారాల వయసుకే శ్రీకృష్ణునిపై మొదటగా హత్యా ప్రయత్నం చేసింది పూతనల అప్పటినుండీ అతనికి దినదిన గండంగానే గడిచింది. శకటాసురుడు, తృణావర్తుడు, వత్సకుడు, బకాసురుడు, వృషభాసురుడు, కేశి, వ్యోమాసురుడు మొదలైన ఎందరో రాక్షసులతోనూ, శంఖచూడుడనే యక్షునితోనూ, కాళీయుడు అనే సర్పరాజుతోనూ పోరాటాలతోనే సరిపోయింది. కేవలం పదహారేళ్ళనాటికే ఇన్ని గండాలు, కష్టాలు, సమస్యలు వస్తే ఎంత కష్టమో కదా! జరాసంధునితో వరుసగా 17 సార్లు యుద్ధం చేయవలసి వచ్చింది. అన్నిసార్లూ కృష్ణుడే జయించాడు. కాని, క్షణం విశ్రాంతి లేకుండాపోయింది. అంతలోనే "కాలయవనుడు" అనే గర్విష్ఠిని అంతం చేయవలసి వచ్చింది. యుద్ధాల వల్ల ప్రజాశ్రేయస్సుకు విఘాతం కలుగుతున్నదని భావించిన శ్రీకృష్ణుడు తన రాజ్యాన్ని మధుర నుండి ద్వారకకు మార్చాడు. రుక్మిణిని వివాహమాడేందుకు, ఆమె అన్నయైన రుక్మితో పోరాడాడు. సత్యభామను పొందిన ఘట్టములో శమంతకమణిని అపహరించాడనే నిందనూ ఒక హత్యానేరాన్నీ మోశాడు. ఎన్నో కష్టాలు పడి పరిశోధించి శమంతకమణిని సాధించి తెచ్చి తనపై మోపిన నిందలను పోగొట్టుకున్నాడు. జాంబవతిని పెళ్ళాడేముందు ఆమె తండ్రియైన జాంబవంతునితో యుద్ధం చేశాడు. జీవితమే ఒక పోరాటమయింది కృష్ణునికి చివరకు సంసారజీవితంలో కూడా ఎన్నో ఒడిదుడుకులను తట్టుకున్నాడు. భార్యల మధ్య అసూయలూ, వైషమ్యాలూ ఎన్ని ఎదురైనా ప్రశాంతంగా చిరునవ్వు లొలికిస్తూనే, ఎవరికి వారిని సమర్థిస్తున్నట్లు నటిస్తూనే చక్కటి గుణపాఠాలను నేర్పుకొచ్చిన మగధీరుడు ఆయన సత్యభామ కోరిన పారిజాతవృక్షం కోసం ఇంద్రునితో యుద్ధం చేసి విజయం సాధించాడు. కృష్ణుడు అన్నీ ఆచరించి, భరించి చూపించాడు. అందుకే కృష్ణుడు ఆరాధ్యుడు అయ్యాడు. అందరికి జగద్గురువు అయ్యాడు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 116 వ జయంతి ఉత్సవాలు

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు సామాజిక సంస్కర్త రైతు ఉద్యమ నాయకుడు అయిన సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా బీసీ సంఘాల ఆధ్వర్యంలో నరసరావుపేట జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఘనమైన జయంతి ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథిగా పాల్గొని సర్దార్ గౌతు లచ్చన్న జీవిత విశేషాలను సేవలను వివరిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సభలో మాట్లాడుతూ ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఈ సమాజంలో కులం కాదు గుణం కావాలని, మతం కాదు మానవత్వం ఉండాలని అన్నారు. దానికోసం మనం మహానుభావులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న 1909 ఆగస్టు 16న శ్రీకాకుళం జిల్లా, సోంపేట మండలం, బారువా గ్రామంలో జన్మించిన లచ్చన్న 21 ఏళ్ల వయసులో గాంధీజీ పిలుపు మేరకు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, స్వాతంత్ర్య ఉద్యమంలోకి అడుగు పెట్టారు. ఆయన 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి, మొత్తం 7 సార్లు జైలు శిక్ష అనుభవించారు. జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా 1930లో శ్రీకాకుళం నుండి మద్రాసు వరకు నిర్వహించిన రైతు చైతన్య యాత్రలో ఆయన పాల్గొన్నారు. అంటరానితనం నిర్మూలన కోసం హరిజన సేవా సంఘాలను ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలకు విద్య, ఆలయ ప్రవేశం ఆర్థిక సహాయం అందించారు. రాజకీయ రంగంలో లచ్చన్న 1952 నుండి 1983 వరకు సోంపేట నియోజకవర్గం నుండి 7 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన ప్రకాశం పంతులు మరియు బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గాలలో విద్యుత్ కార్మిక శాఖల మంత్రిగా సేవలందించారు. 1978లో ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. తెలంగాణా రాష్ట్ర ఔచిత్యంపై పుస్తకం రాసి చిన్న రాష్ట్రాల అవసరాన్ని సమర్థించారు. ఆయన సేవలకు గుర్తింపుగా, సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత ఎమ్మెల్యే చదలవాడ లచ్చన్న జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సామాజిక న్యాయం కోసం చేసిన కృషిని స్ఫూర్తిగా స్వీకరించాలని కోరారు. సర్దార్ గౌతు లచ్చన్న జీవితం సామాన్యుడు అసాధారణ ఫలితాలను సాధించగలడని నిరూపించింది. ఆయన స్వాతంత్ర్య సమరంలో సామాజిక సంస్కరణలలో చూపిన నిబద్ధత యువతకు మార్గదర్శకం అని ఆయన అన్నారు కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్ రావు, ఎస్సీ వెల్ఫేర్ అధికారి సురేష్, బీసీ సంఘాల పల్నాడు జిల్లా అధ్యక్షుడు మురళి ఇతర నాయకులు, కార్యకర్తలు, పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## 75 తాళ్లూరులో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**
మండలంలోని 75 తాళ్లూరు పెదకూరపాడు గ్రామాలలో శ్రీకృష్ణ జన్మాష్టమిని కోలాహలంగా శనివారం నిర్వహించారు. యువకులకు ఉట్టికొట్టే పోటీలు ఏర్పాటు చేశారు. ఆ పోటీలు యువతలో ఉత్సాహాన్ని నింపాయి. భక్తులు పరవశించి పోయారు. అనంతరం శ్రీ సీతా రామచంద్ర స్వామివార్ల ఉత్సవ మూర్తులను గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈ ఓ సత్యనారాయణ రెడ్డి,ధర్మకర్తలు గుత్తికొండ అంజిరెడ్డి,అర్చకులు శ్రీనివాసాచార్యులు,చిన్నలు, పెద్దలు,మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని మోరంపూడి గ్రామానికి చెందిన పొదిలి శ్రీనివాసరావుకు మూడు లక్షల రూపాయలు సీఎంఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు. అనారోగ్య సమస్యతో బాధపడుతున్న పొదిలి శ్రీనివాసరావు, మోరంపూడి రవితేజ కుమూడు లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో.శ్రీ అనిత , గ్రామ ప్రెసిడెంట్ ఎం. సత్యనారాయణ ,ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్యాంబాబు ,జంపాల హరి ప్రసాద్, మోరంపూడి. శాంసన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎందరెందరో త్యాగధనులు - వారందరినీ స్మరించుకుందాం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులని స్మరించుకోవడం మన కర్తవ్యమని చేతన కార్యనిర్వాహకురాలు మరుద్వతి గారు అన్నారు. శ్రీవెంకటేశ్వర బాలకుటీర్, చేతన, చౌడవరంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మరుద్వతి గారు మాట్లాడుతూ స్వాతంత్ర మన బాధ్యతని, స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు సద్వినియోగపరచుకొని, క్రమశిక్షణతో మెలగి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిలషించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పూర్వ విద్యార్థిని గుంటుపల్లి చేతన (సాఫ్ట్వేర్ ఇంజనీర్) విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని, అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని, నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. అతిథుల చేతుల మీదగా జెండా వందనం జరిగింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ డాక్టర్ యం. డి. నస్రీన్, మల్లిఖార్జునరావు, వెంకటేశ్వరరావు, పద్మజ, లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలను ఆదుకుంటున్న సీఎం సహాయ నిధి : చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్:**
సీఎం సహాయనిది పేదల పాలిటి పెన్నిదని ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 34 మంది లబ్ధిదారులకు, 44 లక్షలు 45 వేలు చెక్కులను శనివారం తన కార్యాలయంలో చీఫ్ విప్ జీవి పంపిణీ చేశారు. వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు నాయుడు అందించిన నిధులు, తమకు అందేలా కృషిచేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి కి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శిగా బెజవాడ శ్యామ్



**గుంటూరు రూరల్ మేజర్, న్యూస్ :**
గుంటూరు జిల్లా కార్యదర్శిగా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు బత్తుల వీరస్వామి తెలిపారు. ఈ సందర్భంగా బెజవాడ శ్యామ్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు అప్పు చెప్పిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన త్యాగంతో కూడిన జీవితాన్ని ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు గుర్తుపెట్టుకొని ఆయన ఆశలు ఆలోచనలు కోసం నిరంతరం పోరాటం చేయవలసిన బాధ్యత మనందరిపైన ఉంది అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాలు దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌతు లచ్చన్న జయంతి వేడుక



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్:**
స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు ఉద్యమ వీరుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, ప్రజా సేవకుడు సర్దార్ గౌతు. లచ్చన్న జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఘనంగా జరిపారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ఏఆర్ డిఎస్పీ ఏడుకొండల రెడ్డి, సీఐలు బిలాలుద్దీన, నిస్సార్ బాషా, RI లు శ్రీహరి రెడ్డి, శివరామకృష్ణ, సురేష్, RSI లు, ఇతర పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలందించిన సర్దార్ గౌతు లచ్చన్న

**– గౌతు లచ్చన్న కు ఘనంగా నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు**
**– స్వాతంత్రం కోసం పోరాటం చేసిన. యోధుడు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**
బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా శనివారం. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త, రైతు ఉద్యమ నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతిని. జరుపుకుంటున్నాం అన్నారు. ఈ సందర్భంగా సర్దార్ గౌతు లచ్చన్న జీవిత విశేషాలను, సేవలను , స్వాతంత్ర సమరంలో ఆయన చేసిన పోరాటాలను వివరించారు. ఈ సమాజంలో కులం కాదు గుణం కావాలని, మతం కాదు మానవత్వం ఉండాలని అన్నారు. దానికోసం మనం మహానుభావులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న 1909 ఆగస్టు 16న శ్రీకాకుళం జిల్లా, సోంపేట మండలం, బారువా గ్రామంలో జన్మించిన లచ్చన్న, 21 ఏళ్ల వయసులో గాంధీజీ పిలుపు మేరకు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, స్వాతంత్ర్య ఉద్యమంలోకి అడుగుపెట్టారు. ఆయన 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి, మొత్తం 7 సార్లు జైలు శిక్ష అనుభవించారు. జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా 1930లో శ్రీకాకుళం నుండి మద్రాసు వరకు నిర్వహించిన రైతు చైతన్య యాత్రలో ఆయన పాల్గొన్నారు. అంటరానితనం నిర్మూలన కోసం హరిజన సేవా సంఘాలను ఏర్పాటు చేసి, బడుగు బలహీన వర్గాలకు విద్య, ఆలయ ప్రవేశం, ఆర్థిక సహాయం అందించారు. రాజకీయ రంగంలో, లచ్చన్న 1952 నుండి 1983 వరకు సోంపేట నియోజకవర్గం నుండి 7 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గాలలో విద్యుత్, కార్మిక శాఖల మంత్రిగా సేవలందించారు. 1978లో ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. తెలంగాణా రాష్ట్ర ఔచిత్యంపై పుస్తకం రాసి, చిన్న రాష్ట్రాల అవసరాన్ని సమర్థించారు. ఆయన సేవలకు గుర్తింపుగా, సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత 'సర్దార్' బిరుదు పొందిన ఏకైక వ్యక్తిగా నిలిచారని సీఎం చెప్పారు.

## ఎమ్మెల్యే పట్టణంలో సుడిగాలి పర్యటన



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

నరసరావుపేట పట్టణంలోని వివిధ వార్డులలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శివ సంజీవయ్య కాలనీ, క్రైస్తవుల సమాధుల తోట ప్రాంతాల్లో అండర్ డ్రైనేజీ వాటర్ లీకేజీ సమస్యలను పరిశీలించారు. స్థానిక నాయకులు, అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే, ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి : ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల మేజర్ న్యూస్:**



అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలుచేసి రైతులకు వెన్నుదన్నుగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతూ మాచర్ల నియోజకవర్గ రైతుల చే నిర్వహించే భారీ ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయాలని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 17 ఉదయం 10 గంటలకు మాచర్ల పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో గల ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నుంచి గుంటూరు రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ వరకు సాగే ఈ ర్యాలీలో రైతులు, మహిళా రైతులు పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లతో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఈ ర్యాలీ పురవీధుల్లో సాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## నూతన షాపుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని

**దాచేపల్లి మేజర్ న్యూస్ :**



దాచేపల్లి మండలంలోని బంగ్లా సెంటర్ పిడబ్ల్యుడి కార్యాలయం ఎదురుగా పార్టీలకతీతంగా ఏర్పాటుచేసిన నూతన షాపులను గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభోత్సవం చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి షాపులన్ని పడగొట్టి జీవనోపాధిని కోల్పోయే విధంగా అనేక విధాలుగా చిన్న కులాలను ఇబ్బంది పెట్టారని, జీవనోపాధిని కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న పేదలకు అందరికి షాపులను ఏర్పాటు చేసి పడగొట్టినచోటే షాపులను ప్రారంభోత్సవం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం షాపులను కట్టుకోవడానికి స్థలం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు దుశ్శాల వతో ఘనంగా సన్మానించి జీవితాంతం మీ రుణం మర్చిపోలేమని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బెల్లంకొండ బద్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తోట వెంకటేశ్వర్లు , డిసి చైర్మన్ పగడాల భాస్కర రావు , రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు అక్కినపల్లి బాలయ్య , నర్రా పుల్లయ్య , వేముల తిరుమల కుమార్ , తంగెళ్ళ శ్రీనివాసరావు , నెల్లూరి రామకోటయ్య , గార్లపాటి రెహమాన్, సొసైటీ నారాయణ, కోట సాయన్న , తోట వెంకట్, నాయబ్ అబ్దుల్లా , చిలుముల దుర్గారావు , తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణుడి ఆలయంలో జీవి ప్రత్యేక పూజలు

**వినుకొండ మేజర్ న్యూస్:**

శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో గల శ్రీకృష్ణుని దేవాలయంలో శనివారం ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీవి మాట్లాడుతూ, కృష్ణాష్టమి పండుగ అత్యంత ముఖ్యమైన పండుగ అని, ఈ పండుగ రోజున శ్రీకృష్ణుడు లోకానికి శాంతి, ప్రేమ మరియు సౌభాగ్యాన్ని ప్రసాదిస్తాడని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు , నాయుకులు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# స్వాతంత్ర సమర యోధుడు సర్దార్ గౌతు లచ్చన్నకు ఘన నివాళి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమర యోధుడు ప్రజా నాయకుడు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 116 జయంతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం నాయకుడు తెదేపా నేత కందుల వేణు వర్ధన్ శనివారం ఘనంగా నివాళులర్పించారు. తెనాలి మరిస్ పేట ఆయన నివాసం వద్ద సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా జరపాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ తీసుకున్న హర్షించదగ్గ విషయం సర్దార్ గౌతు లచ్చన్న 1909 ఆగస్ట్ 16 తేదిన ఒక్క సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు 8వ సంతానంగా జన్మించారు స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ పాలకులకు ఎదురొడ్డిన సర్దార్ గౌతు లచ్చన్న ధైర్యసాహసాలను మెచ్చిన అప్పటి ప్రజలు సర్దార్ అని బిరుదుతో గౌరవించారు ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే గొప్ప మనస్తత్వం నాటికి నేటి తరానికి వారధిగా నిలిచిన సర్దార్ గౌతు లచ్చన్న భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన పోరాటాలు కురిపించిన ప్రేమానురాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనడంతో స్వాతంత్ర సమర బాటలో ప్రవేశించారు స్వాతంత్ర అనంతరం ఉద్యమ బాట నుండి ప్రజల మనిషిగా నిస్వార్థంతో రాజకీయ బాట పట్టారు 1952 లో కృషికార్ లోక్ పార్టీ అభ్యర్థిగా మద్రాసు రాష్ట్రం శాసనసభకు ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు 1955 లో శ్రీకాకుళం జిల్లా సోంపేట నియోజకవర్గం నుండి ఆంధ్రపదేశ్ శాసనసభకు ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు 1962 లో స్వాతంత్రం పార్టీ అభ్యర్థిగా ఆంధ్రపదేశ్ శాసనసభకు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు 1967 లో స్వతంత్రం పార్టీ అభ్యర్థిగా శ్రీకాకుళం నియోజకవర్గం నుండి లోక్ సభకు ఎంపీగా ఎన్నికయ్యారు , ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎమ్మెల్యే ఎన్నికయ్యారు ఒకేసారి ఎంపీగా ం ఎమ్మెల్యేగా ఎన్నికవడం ఆయన గొప్పదనానికి నిదర్శనం 1978 లో సోంపేట నియోజకవర్గం నుండి జనతా పార్టీ అభ్యర్థిగా ఆంధ్రపదేశ్ శాసనసభకు ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు సర్దార్ గౌతు లచ్చన్న ఏ పార్టీలో నుండి పోటీ చేసిన ఎమ్మెల్యేగా ఐదు సార్లు ఎంపీగా ఒక్కసారి గెలిచిన సర్దార్ గౌతు లచ్చన్న చేసిన సేవలు మరువలేనివి సర్దార్ గౌతు లచ్చన్న శ్రీకాకుళం జిల్లా పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బీసీల అభ్యున్నతికి విశేష కృషి చేశారని ఇలాంటి మహనీయుని మనందరం ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని కందుల వేణు వర్ధన్ తెలిపారు

# దివ్యాంగులకు ఉచితంగా మూడు చక్రాల మోటారు వాహనం

**– రాష్ట్రవ్యాప్తంగా పథకం అమలుకు సన్నాహాలు**
**– అర్హతలు నిర్ణయం**
**– దివ్యాంగుల్లో హర్షం**
**– రిజర్వేషన్ వారిగా వాహనాలు కేటాయింపు**
**– అక్టోబర్ 35లోగా దరఖాస్తు చేసుకోవాలి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దివ్యాంగుల కోసం సరికొత్త పథకాన్ని అమల్లోకి తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం ఇప్పటికే పలు పథకాలు ప్రకటించిన ప్రభుత్వం తాజాగా దివ్యాంగుల కోసం ఉచిత మోటారు మూడు చక్రాల వాహనాల పథకం వారిలో భరోసా నింపుతోంది. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయాలతో దూసుకుపోతుంది. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.

అంతేకాదు సూపర్ సిక్స్ పథకం అమలులో ప్రభుత్వం కీలకంగా వ్యవహరిస్తోంది. తాజాగా ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులకు శుభవార్త అందించింది. ఉచితంగా మూడు చక్రాల మోటారు వాహనాలను అందించాలని నిర్ణయించింది. 70% వైకల్యం ఉన్నవారు..18–45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు.. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఈ పథకానికి అర్హులు. అర్హత కలిగినవారు అక్టోబర్ 31 లోపు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. గతంలో దరఖాస్తు చేసుకుని ఆమోదం పొందని వారు కూడా మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చు అని ప్రభుత్వం పేర్కొంది.

**దివ్యాంగులకు త్రిచక్ర బైక్‌లు :**

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు ఉచితంగా మూడు చక్రాల మోటారు వాహనాలను అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు మార్గదర్శకాలను సైతం ప్రభుత్వం విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ డిఫరెంట్లీ గిఫ్టెడ్ అండ్ సీనియర్ సిటిజన్స్ కోఆపరేటివ్ సొసైటీ మార్గదర్శకాలను విడుదల చేసింది. అర్హత కలిగిన వారు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మార్గదర్శకాలను విడుదల చేసింది.

**ఈ పథకానికి అర్హతలు ఇవే :**

ఆంధ్రప్రదేశ్‌లో శాశ్వత నివాసి అయి ఉండాలి. 18 నుండి 45 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన వారు అర్హులు. 70 శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగి ఉండాలి. కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని సూచించారు. వార్షిక ఆదాయం రూ. 3 లక్షల కంటే తక్కువగా ఉండాలిలబ్ధిదారుల ఎంపికకు 2 నెలల ముందు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. సొంత వాహనం ఉన్నవారికి ఈ పథకం వర్తించదు. గతంలో ఈ పథకం కింద వాహనాలు తీసుకొని ఉండకూడదు. దరఖాస్తు చేసుకునేటప్పుడు కావాల్సిన పత్రాలను కూడా అధికారులు సూచించారు. ఆధార్ కార్డు,జిల్లా వైద్య బోర్డు జారీ చేసిన అర్హత ధృవీకరణ పత్రం. టెన్త్ సర్టిఫికేట్ తప్పనిసరిగా కావాలి, ఎస్సీ ఎస్టీలు అయితే కుల ధృవీకరణ పత్రం, జత చేయాలి. వికలాంగుల పూర్తి పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్ అవసరం. ఆదాయ ధృవీకరణ పత్రం01–01–2022 తర్వాత తీసుకొని ఉండాలి. బోనఫైడ్ సర్టిఫికేట్ (విద్యార్థి అయితే) జత చేయాలి. ముందుగా వాహనం తీసుకోలేదని , అన్ని వివరాలు సరిగ్గా ఇచ్చామంటూ సెల్ఫ్ డెకరేషన్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. వాహనాలు తీసుకునేవారికి రిజర్వేషన్ కూడా ప్రకటించారు. ప్రభుత్వం కేటాయించిన వాహనాల్లో మహిళలు – 50% పురుషులు – 50% ఎస్సీలకు–16%, ఎస్టిలకు –7% జనరల్ – 77% కేటాయిస్తారు. ప్రాధాన్యత వివరాలు కూడా వెల్లడించారు. పీజీ విద్యార్థులు. స్వీయ/వేతనం/జీతం డిగ్రీ హోల్డర్లు కూడా అర్హులు దరఖాస్తు చేసుకోవడానికి అక్టోబర్ 31లోపు చివరి తేదీక ప్రకటించారు. వెబ్సైట్ వివరాలు కూడా వెల్లడించారు. దరఖాస్తు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. చివరి తేదీకి ముందు దరఖాస్తు చేసుకుంటే.. ప్రభుత్వం అర్హతలను తనిఖీ చేసి అర్హుల జాబితాను ప్రకటిస్తుంది.. వారికి మూడు చక్రాల మోటారు వాహనాన్ని అందిస్తామని అధికారులు ప్రకటించారు..



## స్వర్ణోత్సవ సూపర్ స్టార్ రజనీకాంత్

**– శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**గుంటూరు, మేజర్ న్యూస్ :**



వెండి తెరపై 'సూపర్ స్టార్ రజిని' అని టైటిల్ కనిపించగానే థియేటర్ ఏ విధంగా మారుమోగుతుందో పలుమార్లు చెన్నైలో చూశాను. అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పారు. తరాలు మారుతున్నా సినీ ప్రియుల్లో ఆ ఆనందోత్సాహాల వన్నె తగ్గలేదు. ఆ స్థాయి అభిమానులను దక్కించుకున్న అగ్రశ్రేణి కథానాయకుడు రజినీకాంత్ నటుడిగా అయిదు దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సినీ జీవితంలో స్వర్ణోత్సవం చేసుకుంటున్న సూపర్ స్టార్ రజినీకాంత్ మరిన్ని పాత్రలు సినిమాలో పోషించాలని పవన్ కోరుకున్నారు. నటుడిగా ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది. ప్రతినాయక పాత్ర పోషించినా, కథానాయకుడిగా మెప్పించినా రజినీకాంత్ తనదైన స్టైల్ ను చూపించి ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారు. ఆయన నడకలో, సంభాషణలు పలకడంలో, హావభావ విన్యాసంలో ప్రత్యేకతను చూపిస్తారు. రజినీకాంత్ స్టైల్స్ కి నవతరం ప్రేక్షకుల్లోనూ అభిమానులున్నారు. నటుడిగా శిఖరాగ్ర స్థాయికి చేరిన రజినీకాంత్ మహావతార్ బాబాజీ భక్తుడిగా ఆధ్యాత్మిక విషయాలపై, యోగా సాధనపై ప్రత్యేక శ్రద్ధ చూపడం ఆయనలో భక్తి భావాన్ని, ధార్మిక విశ్వాసాలను తెలియచేస్తుంది. నటుడిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజినీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని ఆకాంక్షించారు. రజినీకాంత్ కి సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు పవన్ తెలిపారు.

## శ్రీశైలం ప్రాజెక్టు 5గేట్లు ఎత్తి నీటి విడుదల

**– ఐదు గేట్లు ఎత్తిన అధికారులు**
**– స్థిరంగా కొనసాగుతున్న వరద**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతుండటంతో మరో గేటును ఎత్తారు. ప్రస్తుతం 5 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలంలో 1,89,169 క్యూసెక్కులు చేరుతోంది. శ్రీశైలం నుంచి 2,34,544 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 35,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,509 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. 5 స్పిల్ వే గేట్ల ద్వారా 1,33,720 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.10 అడుగులకు చేరింది.





# జాతీయ చిహ్నాలు

**జాతీయ చిహ్నాలు ఒక దేశ ఔనత్యాన్ని, గొప్పతనాన్ని తెలుపుతాయి. మన జాతీయ చిహ్నాలు దేశ భక్తిని, సంస్కృతిని, సంప్రదాయాలను, ఆచారాలను, చరిత్రతో పాటు, మానవ మనుగడ, సమైక్యతలను తెలుపుతాయి.**

**జాతీయ పతాకం**

జాతీయ పతాకం మన దేశభక్తికి చిహ్నం. మన జాతీయ జెండ త్రివర్ణ పతాకం. దీనిని రూపొందించినది పింగళి వెంకయ్య. ఈయన తెలుగువాడు కావడం మన కెంతో గర్వకారణం. దీనిలో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ మూడు రంగులు సమాంతర అడ్డ పట్టీలగా పై నుంచి కిందకు వరుస క్రమంలో ఉంటాయి. కాషాయం ధైర్యానికి, త్యాగానికి చిహ్నం. తెలుపు శాంతికి, సత్యానికి, ఆకుపచ్చ విశ్వాసానికి, పరాక్రమానికి చిహ్నాలు. పతాకం పొడవు వెడల్పులు 3:2 నిష్పత్తిలో ఉంటాయి. పతాకం మధ్యలో తెలుపు పట్టీలో ముదురు నీలి రంగులో అశోక చక్రం ఉంటది. అశోక చక్రంలో 24 (స్పోక్స్) ఆకులు ఉంటాయి. ఈ 24 స్పోక్స్ 24 భావాలు తెలియ చేస్తాయి. ఇవి 24గంటలు భారత ప్రగతిని సూచిస్తాయి. ఈ చక్రం అశోకుని సారనాథ్ స్థూపం నుంచి తీసుకోబడినది. సారానాథ్ స్థూపాన్ని ఉత్తరప్రదేశ్ లోని వారాణాసి సమీపంలోని చునార్ నుంచి తవ్వితీసిన ఇసుకరాయితో (సాండ్ స్టోన్‌తో) చేశారు. దీని నిర్మాణం క్రీ.పూ. 250లో జరిగినది. ఇది అశోక స్తంభంపై భాగాన కలదు. 1921 మార్చి 31న విజయవాడలో నిర్వహించిన జాతీయ కాంగ్రెస్ సమావేశాల్లో పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకాన్ని మహాత్మగాంధీకి చూపగా చరఖాను ఉంచమని సూచించాడు. మనం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1 ని జాతీయ పతాకం అవిర్భావ దినోత్సవంగా నిర్వహిస్తారు. రాజ్యాంగ పరిషత్ భారతదేశ పతాకాన్ని 1947 జులై 22న అమోదించినది. 2002కు ముందు జాతీయ సెలవు దినాల్లో తప్ప మిగత రోజుల్లో ఎగురవేయడానికి వీలులేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ ఉన్నతాధికారులు మాత్రమే ఎగురవేసే వారు. అయితే 2002 జనవరి 15న నూతన ఫ్లాగ్ కోడ్‌ను కేంద్ర మంత్రిమండలి అమోదించినది. దీని ప్రకారం భారతీయులు జాతీయ పతాకాన్ని ఎప్పుడైన, ఎక్కడైన, ఎగురవేసుకోవచ్చు.

అశోక చక్రం జాతీయ పతాకం మధ్యలో తెల్లపట్టీ మధ్యలో ముదురు నీలిరంగులో ఉంటుంది. ఈ చక్రంలో 24 ఆకులు (స్పోక్స్) ఉంటాయి. ఒక్కొక్క స్పోక్ ఒక భావాన్ని తెలియ చేస్తాయి. అవి 1. ప్రేమ 2. ధైర్యం 3. సహనం 4. శాంతి 5. కరుణ 6. మంచి 7. విశ్వాసం 8. మృదు స్వభావం 9. సంయమనం 10. త్యాగనిరితి 11. ఆత్మార్పణం 12. నిజాయితి 13. సచ్చీలత 14. న్యాయం 15. దయ 16. హుందాతనం 17. వినమ్రత 18. తాదాత్మయం 19. జాలి 19. దివ్యజ్ఞానం 21. ఈశ్వర జ్ఞానం 22. దైవనీతి(దివ్యనీతి) 23. దైవభీతి (దైవభక్తి) 24. దైవంపై ఆశ /నమ్మకం/విశ్వాసం.

**జాతీయ చిహ్నం**

జాతీయ చిహ్నం (మన దేశ చిహ్నం) నాలుగు సింహాల గుర్తు. దీన్ని ఉత్తర ప్రదేశ్‌కు సమీపంలోని చునార్ నుంచి తవ్వి తీసిన ఇసుక రాయితో రూపొందించారు. అశోకుడు వేసిన స్తంభంలో ఉండే నాలుగు సింహల నుంచి దీనిని గ్రహించారు. మొత్తం నాలుగు సింహాలు కాగా మనకు మూడు సింహాలు మాత్రమే కనిపిస్తాయి. స్థూప కింది భాగంలో ధర్మ చక్రం ఉంటుంది. చిహ్నానికి దిగువున 'సత్యమేవ జయతే' అని దేవ నాగరి లిపిలో ఉంటుంది. ఈ సూక్తిని ముండకోపనిషత్ నుంచి గ్రహించారు. ధర్మ చక్రానికి కుడివైపున వృషభం, ఎడమవైపున ఒక అశ్వం ఉంటుంది. (ధర్మచక్రంపై వృషభం, అశ్వం, ఏనుగు, సింహాలు ఉంటాయి.).

❍ సింహం రాజసానికి, గాంభీర్యానికి గుర్తు.

❍ వృషభంస్థిరత్వం, శ్రమ, పట్టుదలకి గుర్తు.

❍ అశ్వం శక్తికి, వేగానికి, నమ్మకానికి ప్రతీక

❍ చక్రం చలనానికి, గతిశీలతకు, ప్రగతికి తార్కాణం.

**జాతీయగీతం**

జాతీయగీతం మన జాతీయ గీతం జనగణమన. దీనిని రవీంద్రనాథ్ ఠాగూర్ బెంగాలీ భాషలో రచించాడు. దీనిని 1911 డిసెంబర్ 27 న మొదటిసారిగా కలకత్తాలో జరిగిన భారతీయ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో పాడటం జరిగినది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ 'జాతీయగీతం'గా గర్తించినది. జనగణమన ప్రధాన మూలంలో ఏడు పద్యాలు ఉన్నాయి. మనం మొదటి పద్యాన్ని మాత్రమే ఆలపించుతున్నాం. ఈ గీతాన్ని ఆలపించటానికి 52 సెకండ్లు పడుతుంది. జనగణమనను తొలి సారిగా 1912లో తత్వబోధిని పత్రికలో 'భారత విధాత' శీర్షికన రవీంద్రనాద్ ఠాగూర్ ప్రచురించారు. జాతీయ గీతాన్ని 1919 ఫిబ్రవరి 28న చిత్తూరు జిల్లాలో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ఆంగ్లంలోకి అనువదించారు. 1919 లో చిత్తూరు జిల్లాలోని మదనపల్లె లోని బీటీ కళాశాల ప్రిన్సిపాల్ జేమ్స్ కజిన్ సతీమణి మార్గరెట్ కజిన్స్ విజ్ఞప్తి మేరకు జాతీయ గీతాన్ని బెంగాల్ నుంచి ఆంగ్లంలోకి 'మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా' పేరిట అనువదించినారు. అనువదించిన ఈ ప్రతి నకలు బీటీ కళాశాలలో ఇప్పటికి భద్రంగా ఉన్నది. దీనికి స్వర కల్పన బీటీ కళాశాల ప్రిన్సిపాల్ జేమ్స్ కజిన్ సతీమణి మార్గరెట్ కజిన్స్ చేశారు.

**జాతీయ గేయం**


మన జాతీయగేయం వందేమాతరం బకించంద్ర చటర్జీ సంస్కృతంలో రచించిన 'ఆనందమఠ్ నుండి తీసుకోబడినది. దీనిని తొలిసారిగా 1896లో కలకత్తాలో జరగిన సమావేశంలో ఆలపించారు. స్వాతంత్రోద్యమ కాలంలో విప్లవ గీతంగా దీనిని గానం చేశారు. వందేమాతర గేయాన్ని అరవింద్ ఘోష్ ఆంగ్లంలోకి అనువదించారు. దీనిని జాతీయ గేయంగా రాజ్యాంగ పరిషత్ 1950 జనవరి 24న అమోదించినది.

**జాతీయ ప్రతిజ్ఞ (National Pledge)**

జాతీయ ప్రతిజ్ఞ భారతదేశానికి సంబంధించిన ఒక దేశభక్తి ప్రతిజ్ఞ. పాఠశాలలలో జరిగే సభలలో, ముఖ్యంగా స్వాతంత్ర్య దినోత్సవం మరియు గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పండుగల సందర్భంగా విద్యార్థులు ఈ ప్రతిజ్ఞను చేస్తారు. ఇది దేశం పట్ల విధేయత, ప్రేమ మరియు గౌరవాన్ని తెలియజేస్తుంది. జాతీయ ప్రతిజ్ఞను పైడిమర్రి వెంకట సుబ్బారావు గారు 1962లో రచించారు. ఈయన నల్గొండ జిల్లాలోని అనపర్తి గ్రామానికి చెందినవారు. 1962లో ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్టణం జిల్లా ట్రెజరీ అధికారిగా పని చేస్తున్నప్పుడు పైడిమర్రి వెంకట సుబ్బరావుగారు తెలుగులో రచించారు. విశేషమేమిటంటే, సుబ్బారావు గారు తెలుగులో రచించిన ఈ ప్రతిజ్ఞను తరువాత ఇతర భారతీయ భాషలలోకి అనువదించారు. జాతీయ ప్రతిజ్ఞను మొదటిసారిగా 1963లో విశాఖపట్నంలోని ఒక పాఠశాలలో చదివారు. 1964లో మహ్మద్ కరీంచాగ్లా అధ్యక్షతన జరిగిన కేంద్ర విద్యా సలహా మండలి బెంగుళూరులో సమావేశంలో దీనిని జాతీయ ప్రతిజ్ఞగా అమోదించింది. జనవరి 25,1965 నుండి అన్ని పాఠశాలల్లో తప్పనిసరి చేయాలని నిర్ణయించారు.

**జాతీయ ప్రతిజ్ఞ**

"భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదర సహోదరీమణులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను, సుసంపన్నమైన, బహువిధమైన నా వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హుడనై ఉండటానికి నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను. నేను నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరినీ గౌరవిస్తాను, ప్రతివారితోను మర్యాదగా నడుచుకుంటాను. నా దేశం పట్ల, నా ప్రజల పట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయస్సే నా ఆనందానికి మూలం." ఈ ప్రతిజ్ఞ భారతదేశ పౌరులకు దేశం పట్ల వారి కర్తవ్యాన్ని గుర్తుచేస్తుంది.




**జాతీయ జంతువు**

మన జాతీయ జంతువు పులి. 1972లో పులిని జాతీయ జంతువుగా భారత ప్రభుత్వం ప్రకటించినది. దీని శాస్త్రీయ నామం 'పాన్తెర టైగ్రిస్'. 1973 నుంచి ప్రాజెక్ట్ టైగర్ పేరుతో పులుల సంరక్షణ పథకాన్ని ఏర్పాటుచేశారు. శక్తి, గంభీరత, స్వాభిమానం, చురుకుదనాలకు పులి చిహ్నం.

**జాతీయ పక్షి**

మన జాతీయ పక్షి నెమలి. 1963లో భారత ప్రభుత్వం నెమలిని జాతీయ పక్షిగా గుర్తించినది. దీని శాస్త్రీయ నామం పావో క్రిస్టాటస్. భారత వన్య ప్రాణి చట్టం 1972 ప్రకారం నెమలికి పూర్తి రక్షణ కల్పించారు. నెమలి అందం, గంభీరత, దయకు చిహ్నం.

**జాతీయ పుష్పం**

మన జాతీయ పుష్పం తామర. అందంగా ఆకర్షణీయంగా కనిపించే తామర పువ్వు మన దేశంలోని జలాశయాల్లో కనిపిస్తుంది. దీని శాస్త్రీయ నామం 'నూసిఫెర గెర్ట్‌న్'. కమలం పవిత్రత, అందం, జ్ఞానానికి చిహ్నం.

**జాతీయ జలచరం**

నదుల్లో జీవించే డాల్ఫిన్‌ను 2009 అక్టోబర్ 5 కేంద్ర ప్రభుత్వం జాతీయ జలచరంగా ఆమోదించినది. దీని శాస్త్రీయ నామం ' ప్లాటా నిస్టా గాంగెటిక'. మంచినీటి జీవులైన డాల్ఫిన్‌లను గంగా, బ్రహ్మపుత్ర ఉప నదుల్లో కనుగొన్నారు. వీటి జీవిత కాలం 35 సంవత్సరాలు. గంగా నదుల్లో ఉన్న డాల్ఫిన్లను 'సూసులు' అని, బ్రహ్మపుత్ర నదుల్లో ఉన్న డాల్ఫిన్లను 'హిహులు' అని వేరు వేరు పేర్లతో పిలుస్తారు.

**జాతీయ నది**

గంగా నదిని భారత ప్రభుత్వం పవిత్ర నదిగా 2008లో గుర్తించినది. ఈ నది నీటిని పవిత్ర జలంగా గుర్తిస్తారు. ఈ నది ఉత్తరఖండ్ రాష్ట్ర పరిధిలోని హిమాలయాల్లోని గంగోత్రి అనే హిమనీ నదంలో భాగీరథి నదిగా ఉద్భవించింది. ప్రవహామార్గంలో దేవ ప్రయాగ వద్ద అలకనంద నదితో కలుస్తుంది. అక్కడ నుండి దీనిని గంగా నది అని పిలుస్తారు. గంగానది ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్, జార్ఖాండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల గుండా ప్రవహించుతుంది. దీని మొత్తం పొడవు 2,525 కి.మీ.

**నమామి గంగా**

గంగాదిని శుభ్రపరచడానికి, కాలుష్యానికి తగ్గించడానికి మరియు జీవ వైవిధ్యాన్ని రక్షించడానికి ఉద్దేశించబడ్డ నమామి గంగా ప్రాజెక్టు 2014లో ప్రారంభించబడినది.

**జాతీయ ఫలం**

పండ్లల్లో రారాజైన మామిడిని జాతీయ ఫలంగా పిలుస్తారు. దీని శాస్త్రీయ నామం 'మాంజిఫెర ఇండికా'. ఆ పండులో ఎ, సి, డి విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి.

**జాతీయ వృక్షం**

మన జాతీయ వృక్షం మర్రి చెట్టు (Ficus benghalensis) దీని శాస్త్రీయ నామం 'ఫైకస్ బెంగాలెన్సిస్'. ఇది భారతీయ సంస్కృతిలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక మరియు పర్యావరణ ప్రాముఖ్యత కలిగి ఉంది. మర్రి చెట్టు దాని విశాలమైన కొమ్మలు, గాలి వేర్లు మరియు దీర్ఘాయుష్షుతో ప్రసిద్ధి చెందింది. దీని ఊడలు కొన్ని కిలో మీటర్ల వరకు విస్తరించి ఉంటాయి. మిగతా చెట్లతో పోలిస్తే వీటి ఆయుష్షు ఎక్కువ.

**జాతీయ వారసత్వ జంతువు**

కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ 2010లో ఏనుగును మన జాతీయ వారసత్వ జంతువుగా ప్రకటించినది. భారతదేశంలో సాంస్కృతిక, అధ్యాత్మిక, మరియు చారిత్రక ప్రాముఖ్యత కలిగిన జంతువు. ఏనుగు శక్తి, జ్ఞానం, గంభీరతకు చిహ్నంగా ఉంటుంది. దీని శాస్త్రీయ నామం 'లోక్సోదోనోట'

**జాతీయ క్రీడ**

మన జాతీయ క్రీడ హాకీ. ఒలంపిక్స్‌లో తొలి సారిగా స్వర్ణ పతకాన్ని సాధించినది హాకీ లోనే. 1928-56 వరకు వరుసగా ఆరు సార్లు స్వర్ణ పతకాలను తెచ్చి మన దేశానికి ప్రపంచ వ్యాప్తంగా ఎన లేని ఖ్యాతి హాకీ క్రీడ ద్వార లభించినది.

(మిగతా 6వ పేజీలో..)



అనంతారపు కృష్ణయ్య,
డైరెక్టర్
శ్రీ సాయి కోచింగ్ సెంటర్,
కోదాడ, సూర్యాపేట (జిల్లా).
99487 50605

# తెనాలిలో సీఎం చెక్కుల పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనారోగ్యానికి గురైన పేదలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటున్నదని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తెనాలిలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన 27 మంది లబ్ధిదారులకు రూ. 27.30 లక్షల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు 242 మందికి ఈ పథకం క్రింద రూ. 3.04 కోట్లు అందించినట్లు తెలిపారు.

# పీడీ యాక్ట్ పై రౌడీషీటర్ నవీన్ అరెస్ట్

**తెనాలి, మేజర్ న్యూస్:** ఐతానగర్ కు చెందిన రౌడీషీటర్ వేము నవీన్ అలియాస్ కిల్లర్ పై పీడీ యాక్ట్ క్రింద కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ సీఐ రాములు నాయక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు నవీన్ ను అదుపులోకి తీసుకుని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఆయన తెలిపారు. నవీన్ పై అనేక కేసులు నమోదవ్వడంతో పాటు రౌడీ షీట్ కూడా ఉండి. గంజాయి కేసులు, కొట్లాట, త్రీ టౌన్ కానిస్టేబుల్పై ఇటీవల జరిగిన దాడి కేసులోని కిల్లర్ ఎ1 నిందితుడుగా ఉన్నట్లు ఆయన చెప్పారు. పట్టణంలో శాంతిభద్రతల కు విఘాతం కల్గిస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదని సీఐ రాములు నాయక్ హెచ్చరించారు.

# ఉత్తమ డాక్టర్ గా సాయి కర్ణ కుమార్



**గురజాల మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురజాల ప్రభుత్వ హాస్పటల్ నందు ప్రజలకు ఎంతో సేవ చేస్తూ, మంచి పేరు తెచ్చుకొని , విధి నిర్వహణలో చేసిన ఉత్తమ సేవలను గుర్తించి ఉత్తమ డాక్టర్ అవార్డును డాక్టర్ సాయి కర్ణ కుమార్ కు శుక్రవారం గురజాల మెడికల్ సూపరింటెండెంట్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సాయి కర్ణ మాట్లాడుతూ , ఉత్తమ డాక్టర్ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, మానవసేవే మాధవ సేవ అని , గురజాల నియోజకవర్గ పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నా వంతు కృషిగా ఎప్పుడు ముందుంటానని తెలిపారు. ఆయనతో పనిచేసే డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది, పలువురు రాజకీయ నేతలు, ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు.

# ఏపీలో ఆక్వా రంగంపై అమెరికా సుంకాల ప్రభావం

**– ఎగుమతిదారుల ఆందోళన**
**– నేషనల్ ప్రాన్స్ కోఆర్డినేషన్ కమిటీ (NPCC) ఏర్పాటు**



**నరసరావుపేట మేజర్ న్యూస్:**
ఏపీలో ఆక్వా రంగం, రొయ్యల సాగు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోంది. దేశంలోని మొత్తం రొయ్యల ఉత్పత్తిలో 75 శాతం, సీఫుడ్ ఎగుమతుల విలువలో 32–33 శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే వస్తుంది. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశం నుంచి ఎగుమతులపై విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఈ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ సుంకాలు జులై 27, 2025 నుంచి అమల్లోకి వచ్చాయి, దీంతో రైతులు, ఎగుమతిదారులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

**ఆక్వా రంగం :**
ఏపీలో ఆక్వాకల్చర్ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నాల్గవ అతిపెద్ద రంగంగా ఉంది. 2024–25లో ఈ రంగం రూ. 1.3 లక్షల కోట్ల గ్రాస్ వాల్యూ యాడెడ్ (%+వా%)తో 9 శాతం వాటాను కలిగి ఉంది. రాష్ట్రంలో మొత్తం 5,72,065 ఎకరాల విస్తీర్ణంలో ఆక్వాకల్చర్ సాగు జరుగుతోంది, ఇందులో 2,04,031 చెరువులు ఉన్నాయి. దాదాపు 1,17,529 మంది రైతులు రొయ్యల సాగులో నిమగ్నమై ఉన్నారు. బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్ 1,16,289 ఎకరాల్లో, వనామీ రొయ్యల సాగు 1,35,107 ఎకరాల్లో, మరియు బ్లాక్ టైగర్ రొయ్యల సాగు 23,955 ఎకరాల్లో జరుగుతోంది. 2020–21 గణాంకాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో 71,921 హెక్టార్లలో వనామీ రొయ్యల సాగు జరిగి, 6,34,672 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించగా, హెక్టారుకు 8.82 మెట్రిక్ టన్నుల ఉత్పాదకత నమోదైంది. బ్లాక్ టైగర్ రొయ్యల సాగు 2,591 హెక్టార్లలో 5,222 మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో హెక్టారుకు 2.02 మెట్రిక్ టన్నుల ఉత్పాదకత సాధించింది. రాష్ట్రం ఏటా 4 లక్షల టన్నుల రొయ్యలను ఉత్పత్తి చేస్తుంది, ఇందులో 3.5 లక్షల టన్నులు అంతర్జాతీయ మార్కెట్‌కు ఎగుమతి అవుతాయి.

**అమెరికా సుంకాల ప్రభావం :**
అమెరికా భారత రొయ్యలపై 25 శాతం అదనపు సుంకాలను ఏప్రిల్ 2, 2025న ప్రకటించింది, ఇది జులై 27 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ నిర్ణయం రూ. 18,000 కోట్ల విలువైన ఆక్వా ఎగుమతి రంగంపై తీవ్ర ప్రభావం చూపింది. రొయ్యల ధరలు కిలోగ్రాముకు రూ. 40 వరకు పడిపోయాయి, సాధారణంగా రూ. 270–300 ఉండే ఎగుమతి ధరలు రూ. 220–230కి తగ్గాయి. దీంతో రైతులకు కిలోగ్రాముకు రూ. 40–50 నష్టం వాటిల్లింది. ఎగుమతిదారులపై 35 శాతం అదనపు ఆర్థిక భారం పడిందని భీమవరం ఎగుమతిదారు టి. జగదీష్ తెలిపారు. ఈ సుంకాల కారణంగా రొయ్యల ఎగుమతులు కొంతకాలం స్తంభించాయి. ఏప్రిల్ 9న ఈ సుంకాలను 90 రోజులపాటు వాయిదా వేసినట్లు ప్రకటించడంతో రైతులు, ఎగుమతిదారులు తాత్కాలిక ఉపశమనం పొందారు. అయితే, జులై 27 నుంచి సుంకాలు అమల్లోకి రావడంతో మళ్లీ ఆందోళన మొదలైంది. ఈ సంక్షోభం కారణంగా కేవలం నాలుగు రోజుల్లోనే రంగానికి వందల కోట్ల నష్టం వాటిల్లిందని నివేదికలు తెలిపాయి.

**రైతులు, ఎగుమతిదారుల ఆందోళన**
ఆంధ్రప్రదేశ్‌లోని వెస్ట్ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో రొయ్యల సాగు ప్రధాన ఆధారంగా 10 లక్షల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయి. సుంకాల ప్రభావంతో ధరలు పడిపోవడం, ఎగుమతులు తగ్గడంతో రైతులు పెట్టుబడులను తిరిగి పొందలేని పరిస్థితి ఏర్పడింది. ఇది అప్పుల ఊబిలోకి నెట్టివేసే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్యాకింగ్, ప్రాసెసింగ్, రవాణా వంటి అనుబంధ రంగాల్లో లక్షలాది రోజువారీ కూలీల జీవనోపాధి కూడా ప్రమాదంలో పడింది.

**ప్రభుత్వ చర్యలు :**
ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, రైతులు, సీడ్ వ్యాపారులు, ఫీడ్ సరఫరాదారులు, ఎగుమతిదారులను ఏకతాటిపైకి తెచ్చేందుకు నేషనల్ ప్రాన్స్ కోఆర్డినేషన్ కమిటీ (%చీ–రాజజ%) ఏర్పాటు చేశారు. ఈ కమిటీ దేశీయ రొయ్యల వినియోగాన్ని పెంచడం, ఎగుమతి మార్కెట్లను విస్తరించడం వంటి వ్యూహాలపై దృష్టి సారించనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రైతులకు రూ. 1.50 యూనిట్‌కు సబ్సిడీ రేటుతో విద్యుత్ సరఫరా, ఫీడ్ ధరలను తగ్గించేందుకు తయారీదారులతో చర్చలు, దేశీయ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు రొయ్యల ఆరోగ్య ప్రయోజనాలపై ప్రచార కార్యక్రమాలు చేపట్టింది. అలాగే, సైన్యం మెనూలో రొయ్యలను చేర్చే ప్రతిపాదనను కేంద్రానికి పంపారు. దక్షిణ కొరియా, యూరోపియన్ యూనియన్‌తో ఉచిత వాణిజ్య ఒప్పందాల కోసం కేంద్రంతో చర్చలు జరుపుతున్నట్లు ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు తెలిపారు.

**ముందున్న సవాళ్లు :**
అమెరికా సుంకాలతో పాటు, నీటి కాలుష్యం, రొయ్యల వ్యాధులు, వాతావరణ మార్పులు వంటి సవాళ్లు ఆక్వా రంగాన్ని వేధిస్తున్నాయి. అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతలు (రీసర్క్యులేషన్ ఆక్వాకల్చర్ సిస్టమ్స్, బయో–ఫ్లాక్), స్థిరమైన సాగు పద్ధతులు, ఎగుమతి వైవిధ్యీకరణ ద్వారా ఈ రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తోంది. రాష్ట్ర ఆక్వా రంగం ఈ సంక్షోభాన్ని అధిగమించి, స్థిరమైన ఎదుగుదల సాధించాలంటే, రైతులు, ఎగుమతిదారులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేయడం కీలకం. దేశీయ వినియోగాన్ని పెంచడం, కొత్త మార్కెట్లను అన్వేషించడం ద్వారా ఈ రంగం తిరిగి గాడిలోకి వచ్చే అవకాశం ఉందని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రైతులకు సకాలం ఎరువులు అందిస్తాం



**తెనాలి, మేజర్ న్యూస్ :**
రైతులకు సకాలంలో ఎరువులు అందించి అండగా నిలవడమే కూటమి లక్ష్యం జిడిసిఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు పేర్కొన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ వడ్రాణం హరి బాబు తెనాలి రూరల్ నందివెలుగు, కొలకలూరు గ్రామాల రైతులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి ఎటువంటి ఎరువులు కొరత రానివ్వకుండా కూటమి ప్రభుత్వం అన్ని విధాల రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. ఆ క్రమంలోనే ఈ ప్రాంతంలో స్టాక్ పాయింట్లు ఏర్పాటుకు అనువైన గోడౌన్స్ పరిశీలిస్తున్నామని చెప్పారు. అన్నం పెట్టే రైతుకి అండగా నిలబడటమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని అన్నారు. నందివెలుగు, కొలకలూరు గ్రామాలలో పలు గోడౌన్లను పరిశీలించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ రామారావు, బిజినెస్ మేనేజర్ హరగోపాల్, ఆఫీస్ మేనేజర్ శ్రీనివాస్, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# అవయవదానం ఏడుగురికి ప్రాణదానం



**తెనాలి, మేజర్ న్యూస్ :**
తెనాలి మండలం సోమసుందరపాలెం గ్రామస్థుడు కంచర్ల సుబ్బరాజు భౌతిక కాయానికి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ నుంచి సుబ్బరాజు కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కంచర్ల సుబ్బరాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. బ్రెయిన్ డెడ్ కావడంతో మృతిచెందారు. ఆయన మరణానంతరం తన అవయవాలను దానం చేసి ఏడుగురికి ప్రాణదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఒక ట్రస్ట్ ద్వారా ఆయన అవయవదానం చేశారు. ఈ గొప్ప కార్యానికి సహకరించిన వారి కుటుంబసభ్యులు అందరికీ ఆదర్శంగా నిలిచారు. తహసీల్దారు కె వి గోపాల కృష్ణ సుబ్బరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించారు.

# మహిళా సాధికారితే ధ్యేయం : ఎమ్మెల్యే జూలకంటి



**మాచర్ల మేజర్ న్యూస్ :** మహిళల సాధికారతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శనివారం పట్టణంలో ఓ కళ్యాణ మండపంలో పూజిత మహిళా సొసైటీ ద్వారా శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, బ్యూటిషియన్ కిట్లు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణలో ఎంపిక చేసిన మహిళలకు, యువతులకు సంస్థ ద్వారా ఉచితంగా అందించే కుట్టు మిషన్ లను, బ్యూటిషియన్ కిట్లను ఆయన చేతులమీదిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అతివల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా సంక్షేమమం కోసం పెద్దపీఠ వేస్తున్నారని ఆయన వెల్లడించారు. మహిళ ఆర్థిక స్వావలంబనకు పాటుపడుతున్న పూజిత మహిళా సోసైటీ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పూజిత మహిళా సోసైటీ అధ్యక్షురాలు కోటేశ్వరి, పలువురి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.